**01T(A)**

# TELUGU, Paper - I

*(First Language)*

**Parts A and B**

***Time : 2 hours 45 min.]*** ***[Maximum Marks : 40***

***Instructions :***

*(i)* In this time duration of 2 hours and 45 minutes, 15 minutes of time is allotted to read and understand the question paper.

*(ii)* Answer the questions under **Part-A** on a separate answer book.

*(iii)* Write the answers to the questions under **Part-B** on question paper itself and attach it to the answer book of **Part-A**.

---

## Part-A

***Time : 2 hours*** ***Marks : 30***

**సూచన :**

1. మొదటి **15** ని॥లు ప్రశ్నపత్రం చదవండి.
2. మిగతా **2** గం॥ల సమయంలో జవాబులు రాయండి.

**I. వ్యక్తీకరణ – సృజనాత్మకత (స్వీయరచన)**

**(అ) క్రింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.** 4×3=12

1. 'నగరమనే మహావృక్షం మీద నగరజీవి ఏకాకి' అన్న కవి మాటలతో మీరు ఏకీభవిస్తారా? ఎందుకు?
2. 'జీవన భాష్యం' పాఠ్యభాగ కవిని గురించి వ్రాయండి.
3. కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు "వారీ రామచంద్రా! ఇగపటు" అనడం రచయితకు ఎందుకు వింతగా అనిపించింది?
4. నెల్లూరి కేశవస్వామి 'చార్‌మినార్ కథలు' రాయడానికి గల కారణాలు తెలుపండి.



www.sakshieducation.com

(ఆ) కింది వాటిలో ప్రతి భాగం నుండి తప్పనిసరిగా ఒక ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి. 3×6=18

5. దానశీలము పాఠం ఆధారంగా బలి చక్రవర్తి గుణగణాలను వివరించండి.

లేదా

పార్వతీదేవికి వ్యాసుడిని మందలించాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? దాని వల్ల మీరేం గ్రహించారో తెలుపండి.

6. "ఇంతకంటె కొత్తబాట, మంచిబాట ఇంగెట్లుంటది? యాడుంటది?" అని అన్న అక్క మాటలలోని ఉద్దేశాన్ని వివరించండి.

లేదా

'ఆదిహిందువులలో చైతన్యం తీసుకువచ్చిన నాయకుడు భాగ్యరెడ్డివర్మ'. దీనిని సమర్థిస్తూ రాయండి.

7. 'ఉపకారం జరుగడమే మిత్రుని వల్ల ఫలం.' – రామ సుగ్రీవుల స్నేహం ఆధారంగా దీనిని వివరించండి.

లేదా

'మానవ జీవితాన్ని సంస్కరించగల మహాకావ్యం రామాయణం' – ఎట్లాగో వివరించండి.

---

01T(A)
**N**



www.sakshieducation.com

**01T(B)**

# TELUGU, Paper - I

*(First Language)*

**Parts A and B**

***Time : 2 Hours 45 min.]*** ***[Maximum Marks : 40***

***Instructions :*** Attach **Part-B** question paper to the main Answer Book of **Part-A**.

## Part-B

***Time : 30 minutes*** ***Marks : 10***

**సూచనలు :**

1. విద్యార్థులు సమాధానాలను ఈ ప్రశ్నాపత్రంలోనే నిర్దేశించిన విధంగా, కేటాయించిన స్థలంలో రాయాలి.
2. పూర్తి చేసిన **'Part-B'** ప్రశ్నాపత్రాన్ని **'Part-A'** జవాబు పత్రంతో జతచేయాలి.

**భాషాంశాలు**

(అ) **కింది పదాలనుపయోగించి సొంత వాక్యాలు రాయండి.** **2×1=2**

**1.** పచ్చని బతుకు :

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

**2.** నడుం బిగించు :

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................



www.sakshieducation.com

**(ఆ) సరైన సమాధానం గుర్తు (A / B / C / D) ను బ్రాకెట్లలో రాయండి.** **16×½=8**

3. రామదాసు నిరతము రాముడినే సేవించాడు.

   ('నిరతము' అర్థం) [ ]

   (A) అప్పుడప్పుడు (B) ఎల్లప్పుడు

   (C) ఎప్పుడో ఒక్కసారి (D) ఏదీకాదు

4. ఎన్నో కడగండ్లు ఓర్చుకొని స్వాతంత్ర్యం తెచ్చిపెట్టారు. [ ]

   (ఇందులో గీతగీసిన పదానికి అర్థం)

   (A) ప్రాణాలు (B) బహుమానాలు

   (C) బాధలు (D) మంటలు

5. 'పొట్టాపతి' అనే పదానికి అర్థం [ ]

   (A) ఆకలిబాధ (B) గాయంబాధ

   (C) పొట్ట నిండుగ (D) చిన్నగాయం

6. ప్రజల వాంఛితము నెరవేర్చడం నాయకుల బాధ్యత. [ ]

   (ఇందులో వాంఛితము అనే పదానికి అర్థం)

   (A) కోరిక (B) అలసత్వం

   (C) అమాయకత్వం (D) కోపం

7. వజ్రాలకు గోలకొండ కోట పుట్టినిల్లు - ('కోట' కు పర్యాయ పదాలు) [ ]

   (A) కొండ, గుట్ట (B) దుర్గము, దర్గా

   (C) ఖిల్లా, దుర్గము (D) వజ్రం, నగరం

www.sakshieducation.com

8. దానవులు, అసురులు, దనుజులు అనే పర్యాయ పదాలు గల పదం [ ]

(A) రాక్షసులు (B) ఋషులు

(C) దేవతలు (D) మానవులు

9. మా ఊరి దేవాలయం చాలా పెద్దది. నేను రోజూ ఆ కోవెలకు వెళ్తాను. [ ]

(ఈ వాక్యంలో 'గుడి' అనే అర్థం వచ్చే పదాలు)

(A) ఊరు, గుడి (B) దేవాలయం, పెద్ద

(C) కోవెల, చాలా (D) దేవాలయం, కోవెల

10. తెలుగులో తొలి శతకకర్త పాల్కురికి సోమన. [ ]

(ఇందులో తొలి అనే పదానికి సమానమైన అర్థాలు)

(A) చివరి, అంత్య (B) ఆది, చివర

(C) మొదటి, అంత్య (D) మొదటి, ఆది

11. బుధుడు అనే పదానికి నానార్థాలు [ ]

(A) గురువు, పండితుడు (B) పండితుడు, బుధగ్రహం

(C) పండితుడు, తండ్రి (D) పెద్దవారు, బుధగ్రహం

12. 'అతడు ప్రాణాన్ని పణంగా పెట్టి ఆడి పణం సంపాదించాడు. [ ]

'పణం' నానార్థాలు

(A) ప్రాణం, పందెం (B) పందెం, ప్రాణం

(C) పందెం, డబ్బు (D) పాసం, పందెం

13. వంశం, శరీరం, ఇల్లు అనే నానార్థాలు కలిగిన పదం [ ]

(A) కులం (B) గుణం

(C) కలం (D) కాలం



www.sakshieducation.com

14. 'యయాతి చరిత్ర' అచ్చతెనుగు కబ్బము. ఆ కావ్యమును పొన్నికంటి తెలగన రాశాడు. [ ]

(ఇందులో ప్రకృతి వికృతులు వరుసగా)

(A) కావ్యము – కబ్బము

(B) కబ్బము – కావ్యము

(C) యయాతి – చరిత్ర

(D) చరిత్ర – యయాతి

15. అచ్చెరువు అనే పదానికి ప్రకృతి రూపం [ ]

(A) చెరువు

(B) ఆశ్చర్యం

(C) అద్భుతం

(D) అవకాశం

16. బలి చక్రవర్తి చేస్తున్న యజ్ఞానికి వామనుడు వచ్చాడు. [ ]

(యజ్ఞము అనే పదానికి వికృతి)

(A) అన్నము

(B) యత్నము

(C) యతనము

(D) జన్నము

17. 'బంగారము గర్భమందు కలది' అనే అర్థం వచ్చే పదం [ ]

(A) ధరణి

(B) ధర

(C) వసుధ

(D) అవని

18. భవాని అనే పదానికి వ్యుత్పత్తి అర్థం [ ]

(A) భవాని భార్యగా కలవాడు

(B) భవుని భక్తుడు

(C) భవుని కొడుకు

(D) భవుని భార్య

www.sakshieducation.com